తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం
21 ఫిబ్రవరి 2026

పేజీలు : 12

Follow :




## మక్తల్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు గర్వకారణం

- అట్టహాసంగా సీఎం కప్ సెకండ్ ఎడిషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు
- ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

నారాయణపేట జిల్లా బ్యూరో, మక్తల్, ఫిబ్రవరి 20 (జనం సాక్షి): రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలు మక్తల్‌లో నిర్వహించుకోవడం గర్వంగా ఉందని రాష్ట్ర క్రీడలు యువజన, మత్స్య, పాడి పరిశ్రమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మక్తల్‌లో సీఎం కప్ సెకండ్ ఎడిషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలి గించి ఈ పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి వచ్చిన 60 జట్లు ఈ పోటీల్లో తలపడ నున్నాయి. గ్రౌండ్ లో మంత్రి క్రీడాకారులతో కబడ్డీ ఆడి లాంచనంగా ప్రారంభించారు.





ప్రారంభ సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. నేను చిన్న తనం లో ఇక్కడే ఈ మట్టిలో ఆడే వాళ్ళమనీ ఈ మట్టిలో ఆడిన వ్యక్తిగా ఇక్కడ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. మక్తల్‌లో రూ.25 కోట్లతో స్టేడియంను త్వరలో ఏర్పాటు చేయబోతున్నామనీ చెప్పారు. రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు ఆటలో నైపుణ్యం ప్రదర్శించాలనీ మిగతా6లో



## కాంగ్రెస్ పార్టీలో చేరిన పాత తాండ సర్పంచ్

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పాత తాండ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు
- కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

రేవల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి)
రేవల్లి మండలంలోని పాత తాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీను నాయక్, ఉప సర్పంచ్ సూర్య, ముగ్గురు వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు కేశంపేట సర్పంచ్ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి నివాసం వద్ద వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాత తాండ సర్పంచ్ మాట్లాడుతూ పాత తాండ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు సురేష్ గౌడు, శ్రీను గారు, ఉప సర్పంచ్ సూర్య, వార్డు మెంబర్లు జగపతి నాయక్, రాజేష్, మరియు నాయకులు శంకర్ నాయక్, బద్రి నాయక్, లచ్చనాయక్, పూర్య నాయక్, బోడ్యా నాయక్, బిచ్చ నాయక్, సింహాద్రి, లక్ష్మణ్, మహేష్, రాజు, చందన్, రమ్య నాయక్, నాను, గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత కలకలం

మొన్న చిన్నతండాలో .... నేడు నేతువానిపల్లిలో





మల్దకల్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతువానిపల్లి గ్రామ శివారులో శుక్రవారం చిరుత లేదా..ఐనానా సంచరిస్తున్నట్లు గ్రామస్తులుకలకలం రేపారు. మొన్న మద్దెలబండ చిన్న తండాలో బర్రె చిన్న దూడను ఐనా,చిరుత తీసుకువెళ్లి గుట్టలు మధ్యన పెట్టి ఆహారంగా ఉపయోగించుకుంది.దీంతో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారిని సుమలత,ప్రసన్న సందర్శించి ఏది తేల్చలేక పోయారు.చిరుత సంచరించిందా... లేక ఐనా వచ్చిందా అని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నేతువానిపల్లి గ్రామ శివారులో ఆవు దూడను తీసుకెళ్లి చంపి తిన్నాయి.ఈ రెండు గ్రామాల మధ్య పెద్ద పెద్ద గుట్టలు పరిసర ప్రాంతాలు ఉండడంతో చిరుత చిరుతన...ఐనానా సంచరించి ఉండవచ్చు అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. దీనివలన ఆ గ్రామాల ప్రజలు భయాందోళనకు మిగతా3లో

## టాలెంట్ టెస్ట్‌లో వీరన్నపేట విద్యార్థికి మొదటి స్థానం

**జిల్లా స్థాయి పోటీ పరీక్షకు అర్హత సాధించిన ఎండి.జుబేర్**

అభినందించిన ఎంఈఓ బైర నరేందర్, ఉపాధ్యాయులు



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 20 : రెక్కాడితే డొక్కాడని కుటుంబంలో పుట్టి చదువులో, క్రికెట్ ఆటలోఎంతో టాలెంట్ ఉండి వీరన్నపేట గ్రామంలో క్రికెట్ ఆటను యువతకు ఇష్టం ఏర్పడేలా చేసిన వ్యక్తికి పేదరికం అడ్డు రావడంతో చదువు, ఆటను మధ్యలోనే వదిలేసి బ్రతుకుతెరువు కోసం దుబాయ్ వెళ్లి ఎంతో కష్టపడి తన కన్నవారు తన కళలకు సహకారం అందివ్వలేక ఎంతో ఇబ్బందిపడిన మిగతా11లో

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు




జనంసాక్షి ఫిబ్రవరి20 నర్సాపూర్
నర్సాపూర్ పట్టణంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ పట్టణ ప్రధాన కూడలి నుంచి హైదరాబాద్ రహదారిలోని ఆలయం వరకు చేపట్టిన భారీ శోభా యాత్రలో గిరిజన సోదరులతో కలిసి అడుగులు కలిపి,వారి గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం తెలుపుతూ ఉత్సహంగా పాల్గొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు మాట్లాడుతూ బంజారా ప్రజలకు సేవాలాల్ చేసిన సేవలు చిరస్మరనీయమన్నారు. గిరిజనులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బంజారాల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. తండాలాల్లో నివసించే ప్రతీ కుటుంబం తమ పిల్లలను చదివించుకోవాలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. చదువు ఎవ్వరి సొత్తు కాదని, పిల్లలు చదివితేనే బంగారు భవిష్యత్తు ముందుంటు ందని అభిప్రాయపడ్డారు. నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, కౌన్సిలర్లు,నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, సర్పంచులు సురేష్ నాయక్, ఉదయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ అశోక్, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 17వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన వార్డ్ కౌన్సిలర్లు

అల్లంపూర్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)
ఐజ మున్సిపాలిటీలో ఏఐసీసీ సెక్రటరీ ఛత్తీస్గఢ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు 17 వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు రాలు జయమ్మ రంగస్వామి నూతన ఇందిరమ్మ గృహాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ఓపెన్ చేయడం జరిగింది. జోగులాంబ గద్వాల్ జిల్లా వాజ సెల్ అధ్యక్షులు, 16 వ వార్డు కౌన్సిలర్ మద్దిలేటి, 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మాల గాయత్రి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 8వ వార్డు ఇంచార్జ్ రఘు గౌడ్, మాజీ కౌన్సిలర్ కే వెంకటేష్, డిష్ భాష,మాల మల్లికార్జున, తెలుగు గోపాల్, ఓబుల్ రెడ్డి, తెలుగు నరసింహులు, మేఘనాథ్ గౌడ్, ఇబ్రహీం, తోటగిరి కృష్ణ, 14వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మేస్త్రీ శీను, 2 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా మొద్దీన్ ,అబ్దుల్లా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్, క్రిష్ణతదితరులు పాల్గొన్నారు.


## వివాహ వేడుకకు హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



అల్లంపూర్ ఫిబ్రవరి 20(జనం సాక్షి)
అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండల పరిధిలోని తుంకుంట గ్రామానికి చెందిన కురువ జయమ్మ నడిపి కిష్టన్న (హరిక్రిష్ణ శిరీష)ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

అల్లంపూర్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)
అల్లంపూర్ ఎజిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉండవెల్లి మండల కంచుపాడు గ్రామానికి చెందిన వడ్డేమాన్ ఆంజనేయ రెడ్డి కుమారుడు (చంద్రమోహన్ రెడ్డి అఖిల)ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతి కోసం ఫిబ్రవరి 22న ఛలో చెన్నై

**మద్దతు తెలిపిన సీపీఐ**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 20 : దేశాలపై యుద్ధాలు ఆపి ప్రపంచ శాంతి చర్చలు జరపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ ఎర్రగుంట ప్రభాకర్ తెలిపారు. శాంతి కోసం ఫిబ్రవరి 22న కేఏ పాల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చెన్నై మహా పట్టణంలో వైఎంసీఏ నందనలో సమావేశం జరుగనుందని తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన సమావేశానికి సీపీఐ, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో యుద్ధాలు సమాధానం లేకపోవడం వల్ల ప్రేమ సంతోషము లేకపోవడం వల్ల ఆస్తి నష్టము ప్రాణ నష్టము దేశాలు నష్టపోవడం దాపరించడం వల్ల సరైన విధముగా ఉండాలంటే శాంతి ఉండాలి సమాధానం ఉండాలి కాబట్టి దానికోసం కె ఏ పాల్ ప్రపంచ దేశాలకు శాంతి కోసం చెన్నై పట్టణంలో పెద్ద ఎత్తున మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రపంచ దేశాలను శాంతిని కోరడం ఐక్యతను కోరడం కోసం సాధ్యమవుతుందని మేధావులు ఆలోచన చేయాలన్నారు. ప్రపంచ దేశాలు శాంతి మార్గంలో నడవాలని జరిగిందని




పాల్ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, వెలుగల శ్రీనివాస్, మల్లిగారి భూమయ్య, గుస్క రామదాస్, నంగి కనకయ్య, వీరయ్య, యాకుబు, పాల్సన్ రాజ్, దానియేలు, డానియల్,రాజు పాల్గొన్నారు.



## ఐజ 2వ వార్డులో ప్రజా సమస్య పరిష్కారం

అల్లంపూరు ఫిబ్రవరి 20 (జనం సాక్షి)
అల్లంపూర్ నియోజకవర్గంలో ఐజ పట్టణంలోని రెండో వార్డు పరిధిలో గల లక్ష్మమ్మ ఆలయానికి, మూడు స్మశాన వాటికలకు వెళ్లే దారిలో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులకు నేడు మోక్షం లభించింది. వంక అడ్డుగా ఉండి నీరు నిండుగా ఉండటం, దానికి తోడు ముళ్ళ పొదలు, కంప చెట్లు పెరిగిపోవడంతో ఎవరైనా చనిపోతే అంతిమ యాత్రకు వెళ్లాలన్నా, కనీసం నడవాలన్నా మోకాలు లోతు బురదలో వెళ్లాల్సిన దుస్థితి ఉండేది. ఈ సమస్యను లిమున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ దృష్టికి తీసుకెళ్లగా, వారు తక్షణమే స్పందించారు. చైర్మన్ గారి ఆదేశాల మేరకు, వారి టీం సభ్యులు మరియు లోకల్ 2వ వార్డు కౌన్సిలర్ రజాక్ ఆధ్వర్యంలో నేడు పనులు యుద్ధప్రాతిపదికన జరిగాయి. దారికి అడ్డంగా ఉన్న ముళ్ళ కంపలను, చెట్లను పూర్తిగా తొలగించి శుభ్రం చేశారు. నీటి వంకను దాటడానికి తాటి చెట్ల సహాయంతో తాత్కాలిక వంతెనను నిర్మించి, రాకపోకలకు మార్గం సుగమం చేశారు. త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన ప్రజా సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కరించిన చైర్మన్‌కి, కౌన్సిలర్ వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడి , జావేద్ మంగలి శేఖర్, మంగలి వీరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మంగలి మహేష్ మృతి

**సానుభూతి తెలియజేసిన పలువురు**

అల్లంపూర్ ఫిబ్రవరి 20(జనం సాక్షి)
ఐజ పట్టణంలో శుక్రవారం 2వ వార్డులో మంగలి మహేష్ మరణించారన్న వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, న్యాయవాది మాస్టర్ మధుకుమార్ మిత్రబృందం వారి నివాసానికి వెళ్లి, భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన మండల విద్యార్థి తులసిధర్

**- బీజేపీ రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**

ఊర్కొండ ఫిబ్రవరి 20, (జనం సాక్షి)
క్రీడలు మానసిక ప్రశాంతత ఉల్లాసాన్ని కలిగిస్తాయని శారీరక వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో పోరాడితే విజయం సాధించవచ్చని తులసీధర్ నిరూపించాడు. హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం బొమ్మరాశిపల్లి కు చెందిన తులసీధర్ ప్రాగ్ జంప్ అండర్ 14 విభాగంలో పాల్గొని ప్రథమ స్థానంలో గెలుపొందడం జరిగింది.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తులసిధర్ ను అభినందించడం జరిగింది. సందర్భంగా



మాట్లాడుతూ విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం వల్ల ప్రతి ఒక్కరు వీరిని ఆదర్శంగా నిలుస్తున్నారని తెలియజేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి,విజయ్‌లు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధికి మరో అడుగు

**ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డ్ లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొత్తగా నిర్మించిన ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులు మన్నెమ్మ తో ముచ్చటించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబం సొంత ఇంట్లో సంతోషంగా జీవించాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇల్లు అనేది కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా కుటుంబ అభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కలల ఇల్లు నెరవేరినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్ నిజాం, పద్మమ్మ, కాటగోని సునీత (హరీష్ గౌడ్),స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబరచాలి

## షీ టీమ్ పోలీసులు

మక్తల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)
మక్తల్ పట్టణంలోని కృష్ణా వేణి హై స్కూల్ లో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు చేనప్ప లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ కనబరచి తమ భవిష్యత్తును ఉజ్వలంగా, ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్యసాధన ప్రధానమని వివరించారు. మంచి విద్యతో ఉన్నత స్థానాలు, మంచి ఉద్యోగాలు సాధించవచ్చని ప్రేరణాత్మకంగా తెలిపారు.
అలాగే బాల కార్మిక వ్యవస్థ దుష్పరిణామాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి సామాజిక సమస్యలపై చట్టపరమైన చర్యలను వివరించారు. విద్యార్థినులు మరియు విద్యార్థులు ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. గుడ్ టచ్ – – బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించి, ఎలాంటి అనుచిత ప్రవర్తన జరిగినా వెంటనే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.




సోషల్ మీడియా, సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరించి, చదువుకు అంతరాయం కలిగించే విధంగా మొబైల్ ఫోన్లను ఉపయోగించకూడదని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు.
అత్యవసర పరిస్థితుల్లో షీ టీమ్ సెల్ నెంబర్ 8712670398 కు లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, షీ టీమ్ సిబ్బంది జ్యోతి, కవిత లు పాల్గొన్నారు.






# పలు శుభ కార్యాలయాల్లో.. మాజీ జెడ్పిటిసి, వడ్డేపల్లి శ్రీనివాసులు

అల్లంపూర్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)
అల్లంపూర్ నియోజకవర్గం లో వడ్డేపల్లి మండలం, జులేకల్ గ్రామం శివాలయం నందు శాంతినగర్ కు చెందిన లక్ష్మన్న కుమార్తె పావని వెడ్స్ వెంకటేష్ ల వివాహ వేడుకకు మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు, వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ గారు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఐజ మండలం, ఉత్తనూరు గ్రామం వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు కురువ రామకృష్ణ కుమారుడు రవికుమార్ వెడ్స్ మీనాక్షి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజోలి మండలం, పచ్చర్ల గ్రామంలో వెంకటస్వామి కుమారుడు పరుశురాముడు వెడ్స్ శశికళ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజోలి మండలం, పచ్చర్ల గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు చాకలి పరమేష్ కుమారుడు పరుశు రాముడు వెడ్స్ శశికళ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని రావూరి కన్వెన్షన్ నందు చిన్నటేకూరు గ్రామానికి చెందిన కురుకుంద రమేష్ కుమారుడు రవి వెడ్స్ అనూష ల వివాహ వేడుకకు వడ్డేపల్లి శ్రీనివాసులు , మాజీ కౌన్సిలర్ అజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. జోగులంబ గద్వాల జిల్లా లో శాంతినగర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కురువ బతకన్న కుమారుని ఎంగేజ్మెంట్ కార్యక్రమం హాజరై కాబోయే నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు సాన్నిధ్యంలో

# విజేతలకు ఘన సన్మానం



రామచంద్రాపురం, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)
పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో మున్సిపల్ ఎన్నికల విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్ రావ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన ఐదు మున్సిపాలిటీల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీలు, చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, ఎన్నికైన కౌన్సిలర్లందరినీ సన్మానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం పార్టీపై ప్రజల అపార విశ్వాసానికి నిదర్శనమన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.
ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించిన మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, ఇస్నాపూర్, జిన్నారం మున్సిపాలిటీల ఇన్‌చార్జీలు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు హాజరై విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



# నాగర్ కర్నూల్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ తెల్కపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు ఆర్థిక సహాయం చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలలో సంకాపురం రాముడు



అల్లంపూర్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)
జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని శు క్రవారం వివిధ గ్రామాల్లో పట్టణాల్లో జరిగిన పలు వివాహ వేడుకలలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు రెజ్లింగ్ క్రీడా సామాగ్రి అందజేసిన సిపిఎం నాయకులు

వీపనగండ్ల, ఫిబ్రవరి 21 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన మధుగని రాముడు కుమారుడు మధుగని శశింద్ర 70 కిలోల విభాగం రెజ్లింగ్ పోటీలలో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపికయ్యారు.అల్లే నరేంద్ర రెజ్లింగ్ క్రీడలలో ప్రావీణ్యం సాధించారు. ఇద్దరు యువకులను క్రీడల్లో ప్రోత్సహించడానికి సిపిఎం నాయకులు నక్క ఈశ్వర్,వెంకన్న గౌడ్ రెజ్లింగ్ కిట్టును బహుమతిగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపికైన ఇద్దరు యువకులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో క్రీడాకారులను ప్రోత్సహించడానికి సి.పి.ఎం రాజకీయ పార్టీ పార్టీ నుంచి ప్రోత్సాహం తప్పక ఉంటుందని అన్నారు.




# చిరుత కలకలం




గురవుతున్నారు.రాత్రి అయిందంటే చాలు అక్కడ పోవడానికి భయపడుతున్నారు.ఫారెస్ట్ అధికారులు మూగజీవాలను అటవీ ప్రాంతంలో వ్యవసాయ బావులు దగ్గర ఉంచొద్దని అధికారులు చెప్పిన గ్రామస్తులు వినకపోవడంతో మళ్లీ దూడను వెతికెళ్ళి తినేసాయి.ఫారెస్ట్ అధికారులు మరోసారి సందర్శించి చిరుతన,ఐనానా గుర్తించాల్సి అవసరం ఉంది.ఏదో అధికారులు వచ్చి పోయారు తప్ప ఏ జంతువు సంచరించిందని స్పష్టంగా అధికారులు కూడా చెప్పలేకపోయారు.



## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



తూప్రాన్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి): హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తూప్రాన్ బాలుర బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 31 మంది అనాథ , సింగిల్ పేరెంట్ విద్యార్థినీ విద్యార్థులకు దాత విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ స్వప్న సహకారంతో ఎగ్జామ్ కిట్లులను పంపిణీ చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. రవి నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న అనాథ పిల్లలకు దాతల సహకారంతో గతంలో నోటుపుస్తకాలు, వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపుతో పాటు ప్రస్తుతం ఎగ్జామ్ కిట్లునుకూడ పంపిణీ చేసినట్లు చెప్పారు. దాత స్వప్న గారికి విద్యార్థినీ, విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జయశ్రీ పాల్గొన్నారు.

## మానవత్వం.. మెరిసింది



పెబ్బేరు ఫిబ్రవరి 20 (జనం సాక్షి) : ఆర్థిక పరిస్థితి అవమాన పరిస్థితుల్లో మానవత్వం మెరిసింది. అనారోగ్యంతో భార్య చనిపోతే దహన సంస్కారాలకు డబ్బులేక ఓ కంసాలి గ్రామస్తులను వేడుకోగా వారు మానవత్వంతో ఆర్థిక సహకారం అందించారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాల్ పరిధిలో చెలిమిల్ల కిష్టారెడ్డి పేటలో చోటు చేసుకుంది.. అసలే ఆర్థికంగా చితికిపోయి ఉన్న కంసాలి విష్ణు మూర్తి భార్య కంసాలి సుగునమ్మ అనారోగ్యంతో ఉండటంతో ఆమె హాస్పిటల్ ఖర్చులకు ఉన్నదంతా అయిపోగానే ఆమె చనిపోయింది. అదే సమయంలో డబ్బులు లేక గ్రామస్తులను వేడుకున్నారు. దీంతో చలించిన పట్టణ పరిధిలో చెలిమిల్ల కిష్టారెడ్డిపేట ప్రజలు మానవత్వంతో తమకు తోచినంత సహాయం చేసి రూ.52 వేలు పోగు చేసి దహన సంస్కారాలకు వితరణ చేశారు. దీంతో ఆ బాధితుడు బరువెక్కిన హృదయంతో అందరికీ కృతజతలు తెలిపిన ఈ ఘటన అందరినీ కంట నీరు పెట్టించింది.

## దక్షిణ కాశీ ఆలయంలో ఎమ్మార్వో పూజలు

వెల్దండ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలో దక్షిణ కాశీ శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్, జ్యోతి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. బాలయ్య అర్చకులు వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొమ్ము అంజయ్య, అర్చకులు సంతోష్ శర్మ, నరహరి శర్మ, శివశర్మ, సురేష్ శర్మ, కృష్ణయ్య శర్మ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి





**బిఆర్ఎస్ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి.**

తూప్రాన్ ఫిబ్రవరి20 (జనం సాక్షి): శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని చెడుని విస్మరించి మంచి కోసం దేశ రక్షణ సంరక్షణ కోసం ప్రతి పౌరుడు ముందుకు సాగాలని బిఆర్ఎస్ నాయకులు వంటేరు విజయవర్ధన్ రెడ్డి తెలిపారు. మండలం లోని కిష్టాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని విగ్రహ దాత గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి తనయుడు వంటేరు విజయవర్ధన్ రెడ్డి సర్పంచ్ హిమబిందు శ్రీశైలం తో కలిసి ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. చత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. హిందూ ధర్మ స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని, చెడును పూర్తిగా విస్మరించి మంచి కోసం దేశ సంరక్షణ కోసం ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. ఉమ్మడి మండలంలో త్వరలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తానని ఆయన తెలిపారు. కిష్టాపూర్ యువత కు కోసం రెండు రోజుల్లో క్రికెట్ కిట్ అందజేస్తానని విజయవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హిమబిందు శ్రీశైలం, ఉప సర్పంచ్ రవి, మాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, మల్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, శివాజీ యూత్ సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా 'యాప్' తో తప్పని తిప్పలు




వెల్దండ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) : యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫర్టిలైజర్ యాప్ తో ఆపసోపాలు పడుతున్నారు. వెల్దండ మండలానికి సింగిల్ విండో ద్వారా శుక్రవారం ఉదయం సూర్య బస్తాలు వచ్చాయని ఉదయం 10: 45 నిమిషాలకు బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ సింగిల్ విండోస్ సిబ్బంది సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. సింగిల్ విండో కార్యాలయానికి గంట ముందే చేరుకున్న పలువురు రైతులు, వారి పిల్లల చరవాణులు పట్టుకొని సమయం వరకు వేచి ఉండి బుకింగ్కు ప్రయత్నించారు. కానీ 12 సెకండ్లు 57 మంది రైతులు బుకింగ్ చేసుకున్నారు. ఉదయం నుంచి వేచి ఉన్నప్పటికీ యూరియా బుకింగ్ అవ్వకపోవడంతో రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. యాప్ ద్వారా కాకుండా పాత పద్ధతిలోనే రైతులకు యూరియా సరఫరా చేయాలని రైతులంతా డిమాండ్ వ్యక్తం చేశారు.



## వృద్ధుల సంక్షేమానికి పాటు పడాలి

**– ఆదర్శ్ రెడ్డి**

**రామచంద్రాపురం,ఫిబ్రవరి 20(జనం సాక్షి)**

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని పటాన్ చెరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్ డివిజన్ విద్యుత్‌నగర్ ప్రాంతంలో నూతన సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ఆయన తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన వృద్ధులను అభినందించారు. వృద్ధులు తమ అనుభవాలను నేటి యువతరానికి వివరించి దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. వృద్ధుల సంక్షేమమే బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్లకు అవసరమైన సేవలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, పెన్షన్ సమస్యల పరిష్కారం వంటి కార్యక్రమాలను ఈ కార్యాలయం ద్వారా చేపడతామని తెలిపారు. వృద్ధులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబ్జీ, సంగారెడ్డి జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠ రావు, కార్యదర్శి రామారావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, జావిద్, జగన్మోహన్ చారి, యూసుఫ్, నర్సింహా చారి, వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. కార్యకర్తలు, సీనియర్ సిటిజన్లు చేశారు.

# ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**- సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్**

తెలకపల్లి, ఫిబ్రవరి 20,(జనం సాక్షి) :మండల కేంద్రంలోని ఎత్తపు వంశస్తుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ తల్లికి గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. దేవాలయ ప్రాంగణంలో స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, త్రాగునీటి సౌకర్యంతో పాటు మంచినీళ్ళ బావిలో ఉన్న చెత్త చెదారం తొలగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొమ్ము శ్రీనివాసులు, మక్కుదు, సొంటె మల్లేష్, ఎత్తపు వంశస్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా తుమ్మల జయలక్ష్మి మొదటి సంతకం

**- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల టౌన్ ఫిబ్రవరి 20 జనంసాక్షి గద్వాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు యాదవ్ శుక్రవారం రోజున పదవి బాధ్యతల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ మొదటి సంతకం చేసి పదవికి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డ్ ల అభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర మంత్రివర్యులు సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గద్వాల మున్సిపాలిటీ భవిష్యత్తులో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పారిశుద్ధ్య ,దీపాలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి వార్డ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి వార్డుల అభివృద్ధితోపాటు గద్వాల పట్టణ అభివృద్ధికి నా వంతు సహాయసహకారాల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,వైస్ చైర్మన్,కౌన్సిలర్స్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బృంగి రత్నమాల బాధ్యతలు స్వీకరణ

**మున్సిపల్ అభివృద్ధికి అంకితం కావాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి - ఘనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్**



కల్వకుర్తి,ఫిబ్రవరి 20,(జనంసాక్షి): కల్వకుర్తి తొలి మహిళ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇటీవల స్వీకారం చేసిన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు,ఎమ్మెల్యే కసిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కు,వైస్ చైర్ పర్సన్ లకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కల్వకుర్తి పట్టణ ప్రజలకు పారదర్శకమైన,అవినీతి రహితమైన పాలన అందించడమే లక్ష్యంగా నూతన పాలకవర్గం పనిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ భృంగి రత్నమాల, శనవాజ్ ఖాన్లు, కౌన్సిలర్లు శుక్రవారం తమ పదవీ బాధ్యతలను అత్యంత వైభవంగా స్వీకరించారు.

**వేద మంత్రోచ్చారణల మధ్య బాధ్యతల స్వీకరణ**

కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తొలుత వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా సాగిన ఈ పూజా కార్యక్రమాల అనంతరం,పండితుల ఆశీస్సులతో చైర్ పర్సన్ రత్నమాల, వైస్ చైర్ పర్సన్‌లు తమ సీట్లలో ఆశీనులయ్యారు.ఈ సందర్భంగా కార్యాలయం అంతా కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి తో పాటు, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, వంగూరు మాజీ జడ్పిటిసి సభ్యులు కేవీయన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు అశోక్ రెడ్డి,హాజరయ్యారు. ?బాధ్యతలు స్వీకరించిన నూతన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను ఎమ్మెల్యే,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ..ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని,ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని సూచించారు.వార్డుల వారీగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు. మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ప్రజా సమస్యలే ప్రాధాన్యం అన్నారు. ?నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడంతో కల్వకుర్తి మున్సిపాలిటీలో కొత్త ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, వంగూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు కేవీయన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు అశోక్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి,కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు ఎజాస్,లలిత,రాకేష్,అశ్విత రెడ్డి,లలిత, మబ్బు రామరాజు,చిత్తారి ఎల్లమ్మ,రామకృష్ణ,బోడ రేణుక,మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, కొండల్, ఆరిఫ్, చంద్రకాంత్ రెడ్డి,చిత్తారి శ్రీనివాసులు,గోరటి శ్రీను పదకంటి వెంకటేష్, దున్న సురేష్,ఆనంద్, పుస్తకాల రాహుల్, వర్షపాకుల శేఖర్,సైదుల్ యాదవ్, రాజు యాదవ్, గణేష్ యాదవ్, రేష్మ బేగం, సోఫీ,ప్రజా ప్రతినిధులు ,నాయకులు,కార్యకర్తలు, మహిళ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తి చేసుకొని గద్వాల జిల్లాకు చేరిన పోలీస్ జాగిలం ఆర్య




గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 20 (జనం సాక్షి); జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగిలం ఆర్య తో, డాగ్ హ్యాండిలర్ భీమేష్, ఎ.ఆర్.పిసి 2929, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవికుమార్, ఎ.ఆర్.పిసి 2721,ఆర్.ఐ.లు నరేష్, వెంకటేష్ లు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ని కలవడం జరిగినది.ఐఐటిఏ మొయినాబాద్ నందు ఎనిమిది నెలల బేసిక్ ట్రైనింగ్ ను పూర్తి చేసుకున్న ఆర్య జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించినట్లు, ఆర్య ప్రేలుడు పదార్థాలు కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందినట్లు ఆర్.ఐ. నరేష్ ఎస్పీ కి తెలిపారు.అనంతరం పోలీస్ జాగిలానికి హ్యాండిలర్ గా వ్యవహరిస్తున్న ఎ.ఆర్ కానిస్టేబుల్ భీమేష్ ఆర్డర్ ప్రకారం పోలీస్ జాగిలం ఆర్య, జిల్లా ఎస్పీ కి రిపోర్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాకు కేటాయించబడిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ జాగిలం ఆర్య తో పాటు ఒక నార్కోటిక్ జాగిలం జిమ్మీ , రెండు ట్రాకర్స్ చార్లీ, హనీ జాగిలాలు ఉన్నట్లు తెలిపారు. జాగిలాలకు వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, కాలానుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంరక్షించాలని డాగ్ హ్యాండిలర్, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి లకు తెలిపారు. అలాగే నూతనంగా చేరిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ ఆర్యతో జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ విభాగం మరింత అప్రమత్తంగా సమర్థవంతంగా సేవలందించేందుకు సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, తో పాటు అదనపు ఎస్పీ కె. శంకర్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరేష్, వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాగ్ హ్యాండ్లర్ భీమేష్, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవికుమార్ పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ వనపట్ల గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా వనపట్ల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం ప్రధాన రహదారిపై కారు – బైక్ ఎదురెదురుగా ఢీ కొట్టుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బీసీ కాలనీకి చెందిన గన్నోజు సురేష్ చారి (40) మృతి వృత్తిరీత్యా దారువాజా కొలతల పనులు చేసే సురేష్ పెద్దకొత్తపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తులు కారులో సోమశిల వైపు ప్రయాణం ఢీకొన్న ఘటనలో సురేష్ అక్కడికక్కడే మృతి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహం స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలింపు భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



గద్వాల నడిగడ్డ, జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి , వైస్ చైర్మన్ గంజిపేట శంకర్ లు శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం 24వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్ గువ్వల గోపాల్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెలంగాణ షా మార్ట్ అబ్బు తదితరులు కలిసి చైర్మన్ తుమ్మల విజయలక్ష్మి, వైస్ చైర్మన్ గంజిపేట శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువతో ఘనంగా సన్మానించి , పుష్పగుచ్ఛమును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ తో పాటు , అబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

నారాయణపేట ఫిబ్రవరి 20(జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం గిరిజనుల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ 287 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ తండాల నుంచి మహిళలు, పురుషులు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పట్టణంలో గిరిజనులు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అడవి బిడ్డలుగా ఉండి అజ్ఞానంతో ఉండిన గిరిజనులను చైతన్యం పరు స్తూ విజ్ఞులను చేశాడని అన్నారు.ఆయన చూపిన బాటలో నడిచి అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.ఈ ఉత్సవాల్లో లంబాడా అధికారులు,నాయకులు,ప్రజాప్రతినిధులు ఫణినాయక్, లక్ష్మణ్ నాయక్,శరణ్య నాయక్,రవి నాయక్,విజయ్నాయక్,వెంకట్ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

తెలకపల్లి, ఫిబ్రవరి 20, (జనం సాక్షి): తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెల్కపల్లి మండలానికి సంబందించిన ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను అందిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్టాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## రేపు అల్లంపూర్ చౌరస్తాలో విద్యుత్ నిలిపివేత

అల్లంపూర్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)

రేపు అనగా 20.02.2026 నాడు అలంపూర్ చౌరస్తా సబ్ స్టేషన్‌లో రాయచూర్ రోడ్లు చెట్లను తొలగించడం టోల్ ప్లాజా వైపు చెట్లను తొలగించడం కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు సహకరించగలరు. అల్లంపూర్ ఏడిఈ, ఉండవెల్లి ాజు..ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ సమావేశం

### - ఎంపీడీవో శ్రీనివాసులు




తెలకపల్లి, ఫిబ్రవరి 20, (జనం సాక్షి):గ్రామపంచాయతీ పరిపాలన విధానం తెలిసేందుకు ప్రభుత్వ ఆదేశాల అనుసారం శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ సమావేశం మండల పరిధిలోని దాసు పల్లి గ్రామంలోని రైతు వేదిక లో ఎంపీడీవో శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డ్ సభ్యులకు టిఓటి లు పంచాయతీరాజ్ చట్టం -2018 ముఖ్యంశాలు ఆదర్శ గ్రామం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక,లే అవుట్, బిల్డింగ్ అనుముతుల గురించి గ్రామపంచాయతీ విధులు బాధ్యతలు సర్పంచ్ ఉప సర్పంచ్ విధులు బాధ్యతలు మొదలైన సమావేశాల పై సంపూర్ణమైన శిక్షణ ఇవ్వ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు తోపాటు ఎంపీవో వెంకట్, టీఓటీ లు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



## షరీఫా మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు

మక్తల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)
మక్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అలుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మైనార్టీ సోదరులకు మక్తల్ పట్టణంలోని షరీఫా మసీదులో ఇఫ్తార్ విందు అందించారు. సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఉపవాస దీక్ష ముగించగా, అనంతరం రవికుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. దాదాపు 15 నుంచి 20 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా రవికుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును అందిస్తున్నారని, ఈ సందర్భంగా ఆయనకు మసీదు కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మత సామరస్యానికి పెట్టింది పేరని, అన్ని మతాలను సమానంగా చూస్తామని, అన్ని మతాలకు పెద్దపీట వేస్తామని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు ఉద్యోగ వేళల్లో సీఎం రేవంత్ రెడ్డి వెసులుబాటు సైతం కల్పించారని గుర్తు చేశారు. అనంతరం ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, వాకిటి హన్మంతు, కట్టా సురేష్ గుప్తా, కోళ్ల వెంకటేష్, చంద్రకాంత్ గౌడ్, వార్డు కౌన్సిలర్ రహీం పటేల్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, శాలం బిన్ ఉమర్, నేతలు కట్టా వెంకటేష్, నిరంజన్ గౌడ్, మంజూర్, వల్లంపల్లి లక్ష్మణ్, 16వ వార్డు ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మక్తల్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు గర్వకారణం

జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. జాతీయ స్థాయిలో ఆడితే క్రీడాకారులకు సంబంధించిన ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందనీ తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పోర్స్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. బడ్జెట్‌లో ఈ సారి స్పోర్ట్స్‌కు అధిక నిధులు కేటాయించబో తున్నామని చెప్పారు. గ్లోబల్ సుమ్మిట్ లో క్రీడా శాఖకి 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకా అనే రులకు 3 కోట్ల రూపాయల పారితోషికం ఇస్తున్నామన్నారు. కబడ్డీ క్రీడ మట్టి వాసన నుండి పుట్టిన క్రీడ అని పేర్కొన్నారు. క్రీడా కారుల కోసం గచ్చిబౌలిలో రూ.25 కోట్లతో హాస్పిటల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ వినీత్ రాజ్, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు, వైస్ చైర్ పర్సన్ శైవీ రెడ్డి, మక్తల్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ రాధా లక్ష్మా రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కోసం రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. నల్గొండ నిజామాబాద్ జిల్లాల ప్రారంభ మ్యాచ్ ను ప్రారంభించారు. కబడ్డీ కబడ్డీ అంటూ మంత్రి కూతకు దిగిన నల్గొండ జట్టు క్రీడాకారున్ని అవుట్ చేశారు. ఈ నెల 20 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల నుంచి మహిళా పురుష విభాగాలకు గాను 1200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. నాలుగు రోజుల పాటు మక్తల్ మినీ స్టేడియంలో కొనసాగే ఈ పోటీలలో భాగంగా 60 మ్యాచ్ లను ఆడించనున్నారు. శనివారం నుంచి సోమవారం వరకు రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, మళ్ళీ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించనున్నారు. ప్రతీ రోజు ఉదయం సాయంత్రం ఈ రాష్ట్ర స్థాయి



కబడ్డీ పోటీలను తిలకించేందుకు జిల్లాలోని ఒక్కో పాఠశాల నుంచి విద్యార్థులను క్రీడా మైదానానికి తీసుకురావాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజుల పాటు మక్తల్ మినీ స్టేడియంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా జరిగి మక్తల్ కు ఓ మకుటంగా నిలవనున్నాయి.

**వచ్చాడయ్యో సామీ.. అంటూ**

మక్తల్ మినీ స్టేడియంలో శుక్రవారం సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్రమంలో మక్తల్ పట్టణం మండలానికి చెందిన పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా మక్తల్ కు చెందిన ఆద్య నృత్య కళా మండలి ఆధ్వర్యంలో



చిన్నారులు నమో నమో నమో అంటూ చేసిన సంప్రదాయ నృత్యం ముచ్చట గొలిపింది. అలాగే మక్తల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన 18 మంది విద్యార్థినిలు శివుడి వేషధరణలో త్రిశూలాలు చేతబూనీ చేసిన ఓం నమః శివాయ అనే భక్తి గీత నృత్యం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. వీరితో పాటు మక్తల్ పట్టణంలోని శ్రీ గీతం పాఠశాలకు చెందిన విద్యార్థినిలు

**దండాలయ్యా....!దండాలయ్యా....!!**

మాతోనే నువు ఉండాలయ్యా..!! అనే సినీ గేయానికి మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాన్ని చూస్తూ చేసిన నృత్యం, మక్తల్ నియోజకవర్గానికి మంత్రి వాకిటి శ్రీహరి ఇప్పటి వరకు తీసుకువచ్చిన అభివృద్ధి నిధుల వివరాలు తెలుపుతూ ప్రదర్శించిన నృత్యం కార్యక్రమానికే ప్రత్యేక శోభను చేకూర్చింది. ఇక కర్ని జడ్పీ పాఠశాల విద్యార్థుల కోయ నృత్యం, మక్తల్ జెడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులు వచ్చాడయ్యో సామీ.. నింగి చుక్కలతో గొడుగెత్తింది భూమి అనే పాటకు చేసిన నృత్యం సైతం అందరిని ఆకట్టుకుంది.



# ఎంపిటీసి ఎన్నికలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులకే అవకాశం ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి



ఖిల్లా ఘనపురం, 20, ఫిబ్రవరి, (జనం సాక్షి ): ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ పార్టీలో ఏళ్లుగా పని చేస్తున్న సినియర్ నాయకులను కార్యకర్తలను గుర్తించి రాబోవు ఎం. పి. టి. సి. ఎన్నికలలో అవకాశం కల్పించాలని శుక్రవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సినియర్ నాయకుల సమావేశం లో నాయకులు రామకృష్ణ రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ని అంటూ పెట్టుకొని చిత్త శుద్ధి తో పనిచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు అధ్యక్షులు ఘనపురం మండలం పై దృష్టి సారించి పార్టీ లో పనిచేస్తున్న సినియర్ నాయకులకు సముచిత స్థానం ఇవ్వాలని రాబోవు ఎం. పి. టీ. సి. ఎన్నికలలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పరిధిలో ని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు ఆగారం జయాకర్,వాసురం తండా రవి నాయక్, అప్పరెడ్డి పల్లి కృష్ణయ్య, ఘనపురం లచ్చి రెడ్డి, రుక్కన్న పల్లి నరేష్, నరేందర్ బెస్త,డి. కే. తండా రాజు నాయక్,కామాలోద్దీన్ పూర్ చిన్న రెడ్డి, నారాయణ, దేవన్న, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పపెట్రి పోటీల్లో పేట జిల్లా ఉపాధ్యాయులకు ప్రథమ స్థానం



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20(జనం సాక్షి): రాష్ట్రంలో తొలిసారిగా నిర్వ హించిన పపెట్రీ పోటీలలో నారాయణపేట జిల్లా ఉపా ద్యాయులు ప్రథమ స్థానం పొందారు.రాష్ట్ర విద్యా పరిశోధన,శిక్షణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పపెట్రీ షో పోటీలు --యువతలో లింగ సమానత్వ అవగాహన కార్యక్రమంలో నారాయణ పేట జిల్లాకు చెందిన అంబిక ( ధన్వాడ), శ్వేత కంసాన పల్లి) ప్రథమ బహుమతి సాధించి జిల్లాకు గర్వకా రణంగా నిలిచారు.ఈ పోటీ లలో ప్రతి జిల్లాకు ఒక ఉపా ధ్యాయ బృందానికి మాత్రమే అవకాశం ఉండగా, బృందం లో గరిష్టంగా 2--3 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల ఎస్ జి టి,ఎస్ ఏ ఉపాధ్యాయులు అర్హులుగా ఎంపికయ్యారు. కార్యక్రమం ప్రధాన థీమ్ యువతలో లింగ సమానత్వ అవగాహన"కాగా, బాలురు- బాలి కలు సమానమే, ఇద్దరికీ సమానహక్కులు- బాధ్యతలు ఉన్నాయనే సందేశాన్ని సృజనాత్మకంగా ప్రదర్శిం చడం ప్రధాన లక్ష్యంగా నిలి చింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజు మాట్లాడుతూ, "రాష్ట్రం లో తొలిసారిగా నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ బహుమతి సాధించడం జిల్లావిద్యా రంగానికి గర్వకారణమ న్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకత, విలువలు, సామాజిక అవగాహన పెంపొందించడం లో చూపిన కృషి అభినంద నీయనన్నారు.ఇలాంటి విజ యాలు జిల్లా విద్యా ప్రమాణా లను మరింత ఉన్నత స్థాయి కి తీసుకెళ్తాయి" అని అభినందించారు.పపెట్రీ కళకు సంబంధించిన శిక్షణను సి సి ఆర్ టి ద్వారా నిర్వహిస్తూ ఉపాధ్యాయులను ప్రోత్సహి స్తున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు.

# విద్యుత్ షాక్‌తో యువకుని మృతి



రాజాపూర్, ఫిబ్రవరి 20(జనంసాక్షి) : మండల పరిధిలోని చెన్నవెళ్ళి గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య కుమారుడు శ్రీకాంత్ శుక్రవారం ఉదయం, తమ ఇంటికి విద్యుత్ సరఫరా జరిగే సర్వీస్ వైరు వదులుగా వేలాడుతూ ఇంటి బాత్రూంపై పడటంతో, ఇంట్లో విద్యుత్ రావడం లేదని శ్రీకాంత్ సర్వీస్ వైరు ను సరిచేస్తుండగా, సర్వీస్ వైరు కు ఉన్న జే వైరు శ్రీకాంత్ ఎడమ చేయి చూపుడు వేలుకు తగిలి విద్యుత్ షాక్ తో ప్రమాదానికి గురై, బాత్రూంపై నుండి కింద పడటంతో తల్లిదండ్రులు మహబూబ్ నగర్ ఎస్వీఎస్ ఆసుపత్రి కి కారులో తరలించగా చికిత్స పొందుతూ ఉదయం ఆసుపత్రి లో మృతి చెందాడని మృతుని తండ్రి వెంకటయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివానందం గౌడ్ తెలిపారు.

# ఓటమి భయంతోనే ఎంపీటీసీ, జెడ్పిటిసి వ్యవస్థ రద్దు ఆలోచన

## బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్



వెల్దండ ఫిబ్రవరి 20 ( జనంసాక్షి ) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల తీరును ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని బారాస మండల యువ నాయకులు పోలే అశోక్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సహకార సంఘాల పదవీ కాలం, ఎంపీటీసీ, జెడ్పిటిసిల పదవీకాలం ముగిసి దాదాపు 20 నెలలు గడుస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోతామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించలేక.. భయంతోనే ఆ ఎన్నికల వ్యవస్థను రద్దు చేయాలని ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిర్వహించి ప్రజల చేత నాయకులు ఎన్నుకోబడాలే కానీ.. అన్ని పదవులను నామినేటెడ్ పోస్ట్ చేస్తామంటే ఎలాగా అని ప్రశ్నించారు. ఇదే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం ఆలోచించి.. ఎమ్మెల్యేలను, ఎంపీలను ముఖ్యమంత్రిని ఎన్నుకునే విధానాన్ని కేంద్ర ప్రభుత్వాలు నామినేటెడ్ చేస్తే అప్పుడు రాజకీయాలు సందిగ్ధంలో పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పదవులు ,పదవుల వికేంద్రీకరణ జరగాలి తప్పా.. ఏకీకృత ఏక కేంద్రంగా ఆలోచించకూడదని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో సింగిల్ విండో, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ వ్యక్తం చేశారు.



# భాజపానేత ఆచారి పై పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

వెల్దండ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిపై ఇటీవల సోషల్ మీడియాలో అవమానపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై చట్టరీత్య కఠిన తీసుకోవాలని ఎస్సై కురుమూర్తికి పోలీస్ స్టేషన్లో భాజపా నేతలు ఫిర్యాదు చేశారు. మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన సిద్ధగోని రమేష్ గౌడ్, వీరన్న పల్లి గ్రామానికి చెందిన బుచ్చి బాబులు ఆచారిని అవమానపరిచే పోస్టులు పెట్టి వారి యొక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీశారని ఆచారి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు మట్ట పరమేష్ గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు, కంటోన్ పల్లి ఉపసర్పంచ్ కంఠం శివ, రాజు ,వంశీ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై సిఎం ప్రకటన చేయాలి

**- సామాజిక కార్యకర్త నర్సింహ**



నారాయణపేట ఫిబ్రవరి 20(జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి లేదా సంబంధిత మంత్రులు యాసంగి రైతు భరోసా ఇస్తారా లేదా స్పష్టం చేయాలని సామాజిక కార్య కర్త హెచ్.నర్సింహా ఒక ప్రకట నలో కోరారు.మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వా త కూడా ప్రభుత్వం రైతు భరో సా ఇవ్వకుండా కాలయాపన చేయడం చూస్తూ ఉంటే ఈ సారి కూడా యాసంగి సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టేటట్లు ఉంది అన్న అనుమానం వ్యక్తం చేశారు.యాసంగి సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు పూర్తి అయిన కూడా రైతు భరోసా డబ్బులు ఇవ్వ నందుకు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ద్వారాడబ్బులు తెచ్చి పెట్టుబడులు పెడుతు న్నారని తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఖరీఫ్, యాసంగి తో సంబంధం లేకుండా పంటలు సాగు చేసే భూములకు సంవత్సరానికి 12 వేల రైతు భరోసాను సరి అయిన సమయంలో రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

# మృతుని కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక చేయూత

వెల్దండ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :
వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తండా గ్రామానికి చెందిన జరుపుల శంకర్ నాయక్ గురువారం సాయంత్రం హార్ట్ స్ట్రోక్ తో మరణించారు. ఈ విషయాన్ని మరి గుంత తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ విజయ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సక్రు, జైపాల్ నాయక్, చందర్, గోపి, తావు, వెంకట్రామ్, దేవేందర్, శ్రీకాంత్, బోడియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అడవి పందుల దాడిలో యువ రైతుకు తీవ్ర గాయాలు

రేవల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి)



మొక్కజొన్న పంటకు కాపలా వెళ్లిన ఓ రైతు పై అడవి పందులు దాడి చేసిన ఘటన రేవల్లి మండలంలో చోటుచేసుకుంది. రేవల్లి మండలంలోని తల్పునూర్ తండాకు చెందిన రాట్లావత్ మైబూస్ తండ్రి సక్రు అనే రైతు తన పొలంలో వేసుకున్న మొక్కజొన్న పంటకు పందుల బెడద ఎక్కువగా ఉండడంతో మంగళవారం రాత్రి కాపలాగా వెళ్ళాడు. అర్ధరాత్రి 12:30 నిమిషాల సమయంలో తన మొక్కజొన్న చేనులో అడవి పందులు కనిపించడంతో తన దగ్గర ఉన్న టార్చ్ లైట్ ను వాటి వైపు వేయగా అవి ఒక్కసారిగా మైబుస్ పై దాడి చేశాయి. ఈ దాడిలో నుదుటిపై, గొంతు పై తీవ్ర గాయాలయ్యాయి. బాధితుని వెంటనే నాగర్ కర్నూల్ జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తుమ్మల జయలక్ష్మి బాధ్యతల స్వీకరణ



గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 20 జనం సాక్షి);
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం తుమ్మల జయలక్ష్మి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సహకారంతో గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సదాశివపేటలో బిఆర్ఎస్ కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకారం

సదాశివపేట ఫిబ్రవరి 20(జనం సాక్షి)
సదాశివపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన 8మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శివాజీ బిఆర్ఎస్ కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈనెల 16వ తేదీన నిర్వహించిన ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉన్న బిఆర్ఎస్ కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ శివాజీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్‌ను కలిసిన కౌన్సిలర్స్ బృందం

సంగారెడ్డి,ఫిబ్రవరి 20 ( జనం సాక్షి)
ఈ మధ్యన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సదాశివపేట నూతన కౌన్సిలర్ల బృందం శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్యను టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సదాశివపేట పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్స్ పులిమామిడి మమత, లక్ష్మీ ప్రియ, శాజ్జీ భాయ్, వాజీద్,కుతేజ ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, గౌరీదేవి, శంకర్ గౌడ్,దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా, గోపిప్రియాంక, ఎరుకలనర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత లు కలిసి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదములు తెలియ జేశారు. గెలిచిన కౌన్సిలర్స్ అందరికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నూతన కౌన్సిలర్స్ అందరికి అల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్ సాగుకు అన్ని సౌకర్యాలు

**- టిజి ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి**



గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 20 (జనం సాక్షి);
జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని,ఇందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు టీజీ ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి అన్నారు.
శుక్రవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి వద్ద ఉన్న ఆయిల్ పామ్ మిల్లును జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ తో కలిసి జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 7,200 ఎకరాల విస్తీర్ణంలో 1,751 మంది రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారన్నారు. మన ఊరు, మన ఆయిల్ పామ్, మన భవిష్యత్తు నినాదంతో ఉద్యానవన,వ్యవసాయ శాఖల సహకారంతో జిల్లాలోని రైతులకు ఈ పంటపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు,విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తున్నమన్నారు. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ ఖరీదు రూ. 20,456 ఉందని, ఈ ధర భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాల తోటలలో నుండి ఎకరాకు నాలుగు నుంచి ఐదు టన్నుల పంట దిగుబడి వస్తున్నందున రైతులు మంచి ఆదాయాన్ని పొందే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ సంస్థ రైతుల నుంచి పామ్ పంటను దళారుల బెడద లేకుండా నేరుగా బీచుపల్లి ఫ్యాక్టరీలో తీసుకుని రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వెంకటాపురం స్టేజి దగ్గర,ధరూర్ లో పంటను



నేరుగా సేకరించు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో బీచుపల్లి వద్ద రూ. 47 కోట్ల వ్యయంతో కొత్త ఆయిల్ పామ్ మిల్లు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం నుంచి తీసుకోవడం జరిగిందని ఇందుకు సంబంధించిన సివిల్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ పంట వేసేందుకు అవసరమైన ఎరువులు, డ్రిప్,హార్వెస్టింగ్ పనిముట్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని,రైతులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఆయిల్ ఫెడ్ అధికారి శివనాగిరెడ్డి, తదితరులున్నారు.

## రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

మునిపల్లి, ఫిబ్రవరి 20 ( జనం సాక్షి)
రైతులు తమ పొలాలలో వేసిన పంటలకు సంబంధించి నమోదు చేసుకోవాలని ఏవో రహిమాన్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ యాసంగి పంట నమోదు కార్యక్రమం లో భాగంగా ఈనెల 21 శనివారం మునిపల్లి మండలంలోని తక్కడపల్లి శివారు గల భూములలో వేసిన పంటలు నమోదు చేసుకోవటం జరుగుతుందన్నారు. పంటలను నమోదుకు రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్ నంబర్ తో ఏ ఈ ఓ ను సంప్రదించాలని సూచించారు. శనివారం ఉదయం 10 గంటలకు తక్కడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. పంటలు నమోదు చేసుకోని రైతుల పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో (సీ,సీ,ఐ) సీసీఐ లో కొనుగోలు చేయడం జరగదన్నారు. గ్రామంలోని ప్రతిరైతు విధిగా తాము పెట్టిన పంటలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

# బాలికలు,మహిళల భద్రత కోసం షీ టీమ్




గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 20 (జనం సాక్షి)
జోగుళాంబ గద్వాల జిల్లాలో బాలికలు, మహిళల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని గంజిపేట గల బి.ఎస్సి. నర్సింగ్ గవర్నమెంట్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, పబ్లిక్ ప్రదేశాలలో మహిళలకు ఎదురయ్యే ఇబ్బంది ,ప్రమాద ఘటనలు, వాటిని ఎలా గుర్తించాలి,వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు, స్కూళ్లు,కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.
వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 కు సంప్రదించాలని సూచించారు. ఈ సమయంలో కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది. జిల్లా పోలీస్ శాఖ బాలికలు,మహిళల భద్రత, గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పి.సి.లు హనుమంతు,దివ్య వాణి,లోకేశ్వరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంద్ర,లెక్చరర్స్ ఆయేషా బేగం,సంధ్య, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన జాతీయ సదస్సు



## డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ):

పటాన్చెరు ఫిబ్రవరి 20(జనంసాక్షి) ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులో నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఔషధ ఆవిష్కరణ, సూత్రీకరణ అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క బహుళ దశలలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), అధునాతన గణాంక సాధనాల వినియోగాలపై మార్గనిర్దేశనం చేశారు. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన చర్చలు, జ్ఞాన మార్పిడి కోసం ఈ వేదిక తోడ్పడింది.
న్యూహీట్ ఫార్మా టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కీలకోపన్యాసం చేశారు. దీని తరువాత సౌరభ్ గుప్తా, 'క్యూబీడీ: ఫార్మా అభివృద్ధిలో ప్రమాద అంచనా, ప్రయోగాల రూపకల్పన, ఫార్మా అభివృద్ధిలో జీవితచక్ర నిర్వహణ'పై ప్రసంగించారు. 'ఔషధ అభివృద్ధి కోసం క్యూబీడీలో డీవోఈ ఒక ప్రధాన సాధనం' అనే అంశంపై ఏజీఎస్ ఫార్మా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ సమంత ఉపన్యసించారు. సదస్సు సారాంశాలతో రూపొందించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఆ తరువాత ఆకర్షణీయమైన గోడ పత్రికల ప్రదర్శనను నిర్వహించారు. సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ పూజా మిట్టల్ స్వాగత ప్రసంగం చేయగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించి, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ శ్రీకాంత్ గటాడి పాటతో ఆరంభమైన సదస్సు, డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ వందన సమర్పణతో ముగిసింది. కార్యక్రమాన్ని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఆవిష్కరణ, నాణ్యతతో నడిచే ఔషధ పరిశోధన, పరిశ్రమ-విద్యా సహకారాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతను ఈ జాతీయ సదస్సు పునరుద్ఘాటించింది.

# భక్తుల కొంగు బంగారం మల్లికార్జున స్వామి దేవస్థానం

## - మహాశివరాత్రి హుండీ లెక్కింపు



అమీన్పూర్, ఫిబ్రవరి 20, (జనం సాక్షి)
భక్తుల అపార విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం విరాజిల్లుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా శుక్రవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శ్రీ శశిధర్ గుప్తా, ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ. 8,62,677. దర్శనం టికెట్లు, టెండర్లు, అన్నదానానికి భక్తులు అందించిన విరాళాలు కలిపి మొత్తం రూ. 80,92,132లు సమకూరడం స్వామి అమ్మవార్లపై భక్తుల అచంచల విశ్వాసానికి నిదర్శనం. ఈ మహోత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమం విజయవంతం చేసిన పోలీస్ శాఖ సీపీ , డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో నిరంతర సహాయ సహకారాలు అందించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసాలు

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శుక్రవారం నాడు శాస్త్రోక్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులకు అక్షరాభ్యాసాలు అన్నప్రాసకార్యక్రమాలు అమ్మవారి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ నిర్వహించారు. శ్రీజ్ఞాన సరస్వతి లలిత సహస్ర పారాయణ కమిటీ మహిళా సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం, మణిద్వీప వర్ణన, లింగాష్టకం భక్తి శ్రద్ధలతో పారాయణం, కుంకుమార్చన చేశారు. భక్తులకు వేదఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలోని నిత్య అన్నప్రసాద శాలలో సామూహిక అన్న ప్రసాద పంపిణీ చేశారు. భక్తులు అక్షరాభ్యాసాలు, అన్నప్రాస, వివిధ పూజాలకు వివరాలకు 9441303182 లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అల్లంపల్లి శివకుమార్, జె.నవీన్ కుమార్, భూపాల్ రెడ్డి, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న గురుకుల ప్రవేశ పరీక్ష

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 20 (జనం సాక్షి); గురుకుల ప్రవేశ పరీక్ష 2026--2027 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలతో పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి ఈ నెల 22న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తునట్లు జిల్లా సమన్వయకర్త శోభారాణి, జిల్లా రూట్ అధికారి కె. రామాంజనేయులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మొత్తం 6,284 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అనారోగ్యంతో విద్యార్థిని మృతి



మల్దకల్ ఫిబ్రవరి 20 మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామనికి చెందిన పేగుల గోపాల్, లవమ్మకూతురు చందు(11) అనే విద్యార్థిని శుక్రవారం కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అమ్మాయి అమరవాయి జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతుంది.విద్యార్థిని మృతి పట్ల పాఠశాల జిహెచ్ఎం వి నరేష్ తోపాటుఉపాధ్యాయ బృందం కలిసి కలిసి గ్రామం చేరుకొని పూలమాలతో నివాళులర్పించారు. పాఠశాలలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థులు గ్రామస్తులు సంతాపం సానుభూతి తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కోహెడ ఫిబ్రవరి 20:( జనంసాక్షి ):- మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన గునిగంటి కుమారస్వామి అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. మృతుడి భార్య అంజలి పోలీస్ లకు ఇచ్చిన పిర్యాదు చేసింది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన కుమారస్వామి తనకున్న వ్యవసాయ పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడని గత కొంతకాలంగా పంటలు సరిగా పండక పోవడంతో తెచ్చినప్పులకు వడ్డీ లు పెరిగడంతో ఏమి చేయాలో తెలియక దిక్కు తోచని స్థితిలో గత పది రోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన తల్లి, ఇరుగుపొరుగువారు హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారని పది రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారని అతని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి భార్య అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పుల్లా అభిలాష్ తెలిపారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి



కొత్తపల్లి ఫిబ్రవరి 20 (జనం సాక్షి)
కొత్తపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజు తహసీల్దార్, ఎంపిడిఓ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ అంశంపై మీటింగ్ నిర్వహించారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో పట్టా కలిగిన రైతులు నమోదు చేసుకోలేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు కారు, గ్రామాల వారీగా రైతు గుర్తింపు చూసుకొని వారి పెండింగ్ జాబితాలను సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు, ఫీల్డ్ జిపిఓలకు ఇవ్వడం జరిగింది. కావున పెండింగ్ జాబితాలో పేర్లు ఉన్న రైతులు అందరూ కూడా ఆధార్ కార్డు, ఆధార్ కు లింక్ ఉన్న మొబైల్ తీసుకొని గ్రామ పంచాయతీ దగ్గరకి వచ్చి నమోదు చేసుకోగలరు. దయచేసి మీ తోటి రైతు సోదరులకు సమాచారం ఇవ్వగలరు. ఈ కార్య క్రమంలో కొత్తపల్లి మండల తహసీల్దార్ జయరాములు, వ్యవసాయ అధికారి కే.రమేష్, ఎంపిడిఓ కృష్ణా రావు, ఏ ఈ ఓలు, జిపిఓలు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఆర్థికాభివృద్ధికీ భవనాలు తోడ్పాటు

పాపన్నపేట, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) : మహిళాల ఆర్థికాభివృద్ధికీ గ్రామ మహిళా సమాఖ్య భవనాలు తోడ్పడతాయాని పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో రెండు భవనాలకు ఏఈఈ శ్రీకాంత్, సిబ్బంది రమేష్‌తో కలిసి ఆమె భూమిపూజ చేశారు. ఎంజీఎన్ఆర్ ఈజిఎస్ నిధులు రూ.20లక్షలతో ఈరెండు భవనాలు నిర్మితమవుతాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు శ్రీరామ్ భవాని, వివోఏలు వెంకటలక్ష్మీ,జ్యోతి,రాణి,ఉపసర్పంచ్ సద్దామ్ హుస్సేన్, నాయకులు ఖలీమ్,సంగమేశ్వర్, శివయ్య,సత్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ



పటాన్చెరు ఫిబ్రవరి 20 (జనంసాక్షి) ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన.. చత్రపతి శివాజీ విగ్రహాన్ని గురువారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మహనీయుల చరిత్రను తెలియజేయాలన్న సమన్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు ఆర్థిక సహాయయం కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

**- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నుషిత**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 20 (జనం సాక్షి)

2025- 26 ఆర్థి సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ పథకం కింద రెండు ముఖ్యమైన పథకాలను అమల్లోకి తీసుకొచ్చినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. తుర్కా కాషా ముస్లిం వర్గానికి టూల్ కిట్లు, జనరేటర్ల పంపిణీ. రాళ్లు కత్తిరించే వృత్తిలో నిమగ్నమైన పేద తుర్కా కాశా ముస్లిం వర్గానికి చెందిన లబ్ధిదారుల పునరావాసం, జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా టూల్ కిట్లు,జనరేటర్ల పంపిణీ పథకం అమలు చేయబడుతోందనీ, ప్రతి లబ్ధిదారునికి రూ.60,000/- చొప్పున 100% సబ్సిడీతో ఒకేసారి అందజేస్తారు. ఇందులో రూ.10,000/- విలువైన టూల్ కిట్, రూ.50,000/- విలువైన జనరేటర్ అందించబడుతుందనీ, ఈ పథకానికి 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలనీ,తుర్కా కాశా ముస్లిం కమ్యూనిటీ సర్టిఫికేట్,ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలనీ ,గత ఐదు సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకూడదనీ ఆమె తెలిపారు.

మైనారిటీ యువతకు ఈ స్కూటర్ల పంపిణీ పైలెట్ ప్రాజెక్టు

మైనారిటీ యువత ఆర్థికంగా బలపడేందుకు,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ-స్కూటర్ల పంపిణీ పైలెట్ ప్రాజెక్టు అమలులో ఉందనీ,ఈ పథకంలో ఈ-స్కూటర్ యూనిట్ వ్యయం సుమారు రూ. 1.50 లక్షలు కాగా, అందులో 80% సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. మిగిలిన 20% లబ్ధిదారుల వాటాగా చెల్లించాలనీ, వయస్సు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలనీ, కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలనీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు తప్పనిసరి అని ,గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్ ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకూడదనీ, ఎంపికైన లబ్ధిదారులను ఉబర్ ,ఓలా,రాపిడో వంటి సేవా సంస్థలతో అనుసంధానం చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడతాయనీ, ఈ రెండు పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ నెల 20వ తేదీ నుండి మార్చి 1వ తేదీ రాత్రి 12:00 గంటల వరకు స్వీకరించబడతాయని తెలిపారు.జిల్లాలోని అర్హులైన తుర్కా కాశా ముస్లిం, మైనారిటీ వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నుషిత విజ్ఞప్తి చేశారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత : నీలం మధు





### - పెద్ద శంకరంపేటలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహావిష్కరణ

పటాన్చెరు ఫిబ్రవరి20 (జనంసాక్షి) భక్తి మార్గం ద్వారానే మనిషికి సంపూర్ణ మానసిక ప్రశాంతత లభిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం ఉత్తులూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్ర మం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు ఆధ్యాత్మికంగా వెల్లివిరిసినప్పుడే ప్రజల మధ్య సోదరభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిరుడి శ్రావణిసాయిలు, మాజీ సర్పంచ్ మంద మల్లేష్, సతీష్, పెంటయ్య, దుర్గయ్య, బ్యతయ్య, చంద్రయ్య, సాయిలు, దశరథ్, సాయిలు, సంగయ్య, అశోక్, రాములు, పెంటన్న, ఈర గౌడ్, ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఆర్టిసి డ్రైవర్ పాపయ్య అదృశ్యం







న్యాల్ కల్, ఫిబ్రవరి 20, (జనం సాక్షి) :

ఆర్టీసీ డ్రైవర్ (వాహన చోదకుడు) అదృష్టమైన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలంలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఝరాసంఘం మండలం, కుప్పానగర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ పాపయ్య (42) నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం న్యాల్ కల్ మండలం, చాల్కి గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున పాపయ్యకు చెందిన ద్విచక్ర వాహనం, దుస్తులు, పాదరక్షలు పడి ఉండడానికి గమనించి గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు శుక్రవారం రాత్రి హద్నూర్ ఎస్సై సుజిత్ వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**పిల్లు (కూతురు).. నేను చనిపోతున్న..?**

కూతురితో.. వీడియోకాల్ లో మాట్లాడుతు మంజీరాలో దూకి ఆత్మహత్య..?

ఆర్టీసీ డ్రైవర్ పాపయ్య (42) శుక్రవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై న్యాల్ కల్ మండలం, చాల్కి గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డుకు చేరుకొని.. కూతురు స్వాతి (ముద్దు పేరు పిల్లు)తో వీడియో కాల్ లో మాట్లాడుతూ.. నేను చనిపోతున్నాను.. మీరు క్షేమంగా ఉండండి.. నాకు భయం, భయంగా ఉందంటూ ఏడుస్తూ.. వీడియో కాల్ ను మాట్లాడుతూ సెల్ ఫోను ఆపివేశాడు. భయాందోళనకు గురైన కూతురు స్వాతి (18), కుమారుడు హర్ష (15), కుటుంబీకులతో కలిసి ఘటన స్థలికి చేరుకున్నారు. మంజీరానది ఒడ్డున ద్విచక్ర వాహనం, దుస్తులు, పాదరక్షలు పడి ఉండడాన్ని గుర్తించి కన్నీటి పర్యంతమయ్యారు. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**నాలుగు సంవత్సరాల క్రితం భార్య శశిరేఖ ఆత్మహత్య...**

అదృశ్యమైన పాపయ్య (42) భార్య శశిరేఖ (35) నాలుగు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. గత కొంత కాలంగా నారాయణఖేడ్ పట్టణంలో నివాసము అంటూ పాపయ్య.. ఇద్దరి సంతానంతో జీవనం కొనసాగిస్తున్నాడు. నారాయణఖేడ్ లోని ఓ ప్రైవేట్ కళాశాల, విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్నారు. కూతురు స్వాతి (18) ఇంటర్, కుమారుడు హర్ష (15) 9వ తరగతి చదువుతున్నారు. కూతురు స్వాతి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. ద్విచక్ర వాహనాన్ని, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకొని విచారణ చేపడుతున్నారు.

# నేను ఆడుకున్న మైదానం ఇది..

## అభివృద్ధి చేసే అవకాశం నాకే వచ్చింది

## రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడా పాలసీ అమలు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి













మక్తల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)
నేను చిన్నతనంలో ఇదే మట్టి మైదానంలో ఆడుకున్నా.. ఇప్పుడు క్రీడల శాఖ మంత్రిగా ఈ మైదానాన్ని అభివృది చేసే అవకాశం నాకు వచ్చింది. ఈ మక్తల్ మినీ స్టేడియం అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేశాం. త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి సీఎం కప్ సెకండ్ ఎడిషన్ కబడ్డీ పోటీలను మొదటగా సరస్వతి దేవి, హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడల జెండా ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను మంత్రి ప్రారంభించారు. 33 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుంచి మంత్రి, జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు.
ఈ కబడ్డీ పోటీలు శుక్రవారం ప్రారంభమై నాలుగు రోజుల పాటు అట్టహాసంగా కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ కబడ్డీ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి వచ్చిన 60 జట్లు పోటీలలో పాల్గొననున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారులు హాజరయ్యారు. సిఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ కోసం మక్తల్ కు అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ కు ధన్యవాదాలు తెలిపారు. తాను చిన్న తనంలో ఇక్కడే ఈ మట్టి లో ఆడేవాళ్ళమనీ,ఈ మట్టిలో ఆడిన వ్యక్తి గా ఇక్కడ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. గచ్చిబౌలిలో జరగాల్సిన రాష్ట్ర స్థాయి క్రీడలను మక్తల్ కు తీసుకొచ్చామని, ఇది ఈ ప్రాంతానికి ఎంతో ఖ్యాతిని తీసుకొచ్చిందని, మక్తల్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేస్తామని,33 జిల్లా నుండి 1200 మంది క్రీడాకారులు ఇక్కడికి వచ్చారనీ, మక్తల్ మినీ స్టేడియంకు 25 కోట్ల మంజూరు చేశామని పునరుద్ఘాటించారు. జిల్లా కలెక్టర్ కోరిక మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మైదానం అభివృద్ధి కోసం కూడా 25కోట్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు.
క్రీడలకు రాష్ట్ర బడ్జెట్ లో 1600 వందల కోట్ల కేటాయిస్థామని, క్రీడాకారుల కోసం 25 కోట్లతో గచ్చిబౌలిలో స్పోర్ట్స్ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.125 మంది చిన్నారి వివిధ క్రీడల్లో రాణించడంతో క్రీడాకారులకు రవాణా చార్జీలు ప్రభుత్వం 6కోట్ల 50 లక్షల చెల్లించిందని తెలిపారు. మక్తల్ లో ఆడుతున్న 33 జిల్లాల కబడ్డీ క్రీడాకారుల జాతీయస్థాయిలో రాణించడానికి మంచి అవకాశముందన్నారు. కబడ్డీ క్రీడ మట్టి వాసన నుండి పుట్టిన క్రీడ అని, రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు ఆటలో నైపుణ్యం ప్రదర్శించాలి తద్వారా జాతీయ స్థాయికి సెలెక్ట్ కాగలుగుతారని సూచించారు.
జాతీయ స్థాయిలో ఆడితే క్రీడాకారులకు సంబంధించిన ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.
అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు 3 కోట్ల రూపాయల పారితోషికం ఇస్తున్నామన్నారు.
క్రీడల, క్రీడాకారుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో సానుకూలంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి క్రీడా కారులను వెలికితేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పోర్స్ పాలసీ తీసుకొచ్చిందనీ చెప్పారు. బడ్జెట్ లో ఈ సారి స్పోర్ట్స్ కు అధిక నిధులు కేటాయించబోతున్నామని వెల్లడించారు. గ్లోబల్ సుమ్మిట్ లో క్రీడా శాఖ కి 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయనీ తెలిపారు. మక్తల్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడంతో తన సంకల్పం నెరవేరిందని, కానీ ఇది ఆరంభం మాత్రమేనని మంత్రి వ్యాఖ్యానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతి జిల్లాకు ఒక ఆటను ఎంపిక చేశారని, మన జిల్లాకు కబడ్డిని ఎంపిక చేయగా రాష్ట్రంలోనే ఇదే మొదటి ఈవెంట్ అని తెలిపారు. ఇది మంచి అవకాశమని, జిల్లాకే గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతోనే రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారని, ఇలాంటి క్రీడల నిర్వహణతో వాటిపై యువకులు, ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వచ్చిన క్రీడాకారులు, కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు ఇక్కడే మహిళలు,పురుషులకు వేర్వేరుగా బస ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అల్పాహారం, భోజనం, ఇతర వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. మూడు రోజుల పాటు క్రీడాకారులు ఆడే కబడ్డీ ఆటను చూసి మిగతా విద్యార్థులు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ ఆటలలో కబడ్డీ కల్చరల్ కింగ్ అని అన్నారు. దేశంలో కబడ్డీ ఆటకు ఎంతో ప్రాధాన్యం ప్రాముఖ్యత, ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. 4 వేల సంవత్సరాల చరిత్ర కబడ్డీకి ఉందన్నారు. మన దేశం ఇప్పటిదాకా కబడ్డీలో మూడు సార్లు ప్రపంచ కప్ సాధించిందని ఎస్పీ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి గ్రౌండ్ లోకి వెళ్ళి క్రీడాకారులతో కబడ్డీ ఆడి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, వైస్ చైర్ పర్సన్ శైవి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి, డిఇఓ గోవిందరాజులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకటేష్ శెట్టి, బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## జే.ఎల్ సంఘం డైరీ ఆవిష్కరణ

నారాయణపేట ఫిబ్రవరి 20(జనం సాక్షి): ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘం 2026 డైరీ ని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, నారాయణపేట సుదర్శన్ రావు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం లో ఆవిష్కరించారు, దానిని ఆయా కళాశాలల ప్రాచార్యు లకు,అధ్యాపకులకు లైబ్రేరి యన్స్ కు అందజేషారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూని యర్ కళాశాలల సంఘం రాష్ట్ర బాధ్యులు పి నరసిం హ రెడ్డి , జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఏ శ్రీనివాసులు, కార్యదర్శి పి విజయ లక్ష్మి ,ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి శ్రీనివాసులు,అబ్దుల్ ముజీబ్, రవీందర్,వసుంధర, అంబాజీ,రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టాలెంట్ టెస్ట్‌లో వీరన్నపేట విద్యార్థికి మొదటి స్థానం

తను కన్నవారికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదని వారి కళల కోసం నిరంతరం కష్టపడుతున్న వీరన్నపేట వాసి మొహమ్మద్ అన్వర్. అన్వర్ కష్టపడుతున్న తీరు తెలుసుకొని తన కొడుకు ఎండి జుబేర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అన్ని రంగాలలో తన ప్రతిభను కనపరుస్తున్నాడు. ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ టాలెంట్ టెస్ట్ మొదటి నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీ పరీక్షకు అర్హత సాధించాడు. ఇంతకు మునుపు పలు పోటీ పరీక్షలలో ఉపాధ్యాయుల సహకారంతో ఉత్తమ ప్రతిభ కనబరిచి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎండి అన్వర్ తన కొడుకుకు సహకరిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 20 : మండలంలోని ఆకునూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాసిరెడ్డి పల్లికి చెందిన గణపురం యాదయ్య (60) రోడ్డు ప్రమాదంలో శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. చేర్యాల నుండి పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఆకునూరు వైపు వెళ్తుండగా కొత్త దొమ్మాట క్రాస్ ఇండియన్ పెట్రోల్ పంపు వద్ద ఆటో ను ఢీకొనడంతో స్థానికులు హుటాహుటిన చేర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

## వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రధాన ప్రవేశ ద్వారం ఏర్పాటు

### ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

సదాశివపేట ఫిబ్రవరి 20(జనం సాక్షి)
పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ ప్రవేశ ద్వారానికి అర్చకులచే వేద మంత్రాలతో, పూజల నిర్వహించి ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

